వికారాబాద్, సెప్టెంబర్ 16 : మున్సిపల్ పరిధిలోని రామయ్యగూడలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సోమవారం వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారికి కొలి చారు. శాంతి యుతంగా వినాయక నిమజ్జనం చేయాలని కోరారు.అదే విధంగా పలు మండల్లాలోని గ్రామాలు, మున్సిపల్‌లోని వార్డులలో గణనాథులకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా మండపాల వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

వికారాబాద్, సెప్టెంబర్ 16 : మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో మాజీ ఎమ్మెల్యే ఆనంద్ సోమవారం వినాయకులకు ప్రత్యేక పూజలు చేశారు. పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఎలాంటి గొడవలకు తావివ్వకుండా భక్తులు భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనం చేయాలని సూచించారు. వారి వెంట కౌన్సిలర్ అనంత్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, రాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాండు, నాయకులు తదితరులు ఉన్నారు.

నిమజ్జనానికి శ్రీశైలం..

దోమ, సెప్టెంబర్ 16: మండల పరిధిలోని మోత్కూర్ గ్రామానికి చెందిన యువజన సంఘం యువకులు ఏర్పాటు చేసిన వినాయకుడిని శ్రీశైలం క్షేత్రంలోని కృష్ణా నదిలో నిమజ్జనం చేయడానికి భక్తి పాటలు, భజనలతో ఊరేగిస్తూ బయలుదేరారు. హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ కేఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ వీరికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భజన మండలి భక్తులు, యువజన సంఘం సభ్యులు, పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హస్నాబాద్‌లో కాలకేయుడు..

కొడంగల్, సెప్టెంబర్ 16: మండలంలోని హస్నాబాద్ గ్రామంలో వినాయక నిమజ్జనోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. హస్నాబాద్ గ్రామస్తుడు, కాలకేయుడిగా ప్రజాదరణ పొందిన ప్రభాకర్ నిమజ్జన ఉత్సవంలో పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే చిన్ననాటి స్నేహితులు, గ్రామ పెద్దలతో సందడిగా గడిపారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన..

దోమ పరిగి,సెప్టెంబర్ 16: పరిగి పట్టణంలో ప్రతిష్ఠించిన వినాయకుల నిమజ్జన ఏర్పాట్లను హిందూ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి కమిటీ అధ్యక్షుడు రమేశ్ పరిశీలించారు. పరిగి పట్టణంలో జరగబోయే వినాయక నిమజ్జనం సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు లక్నాపూర్ ప్రాజెక్టును సందర్శించి అక్కడి నిమజ్జన ఏర్పాట్లపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్, మాజీ సర్పంచ్ సిద్ధాంతి పార్థసారథి, ఉత్సవ కమిటీ సభ్యులు రమేశ్, పెంటయ్య గుప్తా, ప్రవీణ్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పాటలు పాడుతూ..

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 16 : మండలంలోని మెట్లకుంట గ్రామంలో గణేశ్ నిమజ్జనోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. చవితి పండుగనాడు ప్రతిష్ఠించిన వినాయకులను తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజించారు. సోమవారం లడ్డూలకు వేలంపాటలు పాడి ప్రత్యేక పూజల అనంతరం అలంకరించిన ట్రాక్టర్లలో వినాయకులను ఉంచి గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ, యువకులు భజనలు చేసుకుంటూ ముందుకు కదిలారు. సాయంత్రం గ్రామానికి సమీపం లోని ఎల్లమ్మ చెరువులో గణనాథులను నిమజ్జనం చేశారు.

ఘనంగా గణపతి హోమం..

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 16 : మండల కేంద్రంలోని వినాయకనగర్‌లో ప్రతిష్ఠించిన గణేశ్ మండపంలో సోమవారం గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. పురోహితుడు జోషి సత్యనారాయణరావు ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథునికి నైవేద్యం సమర్పించి ప్రజలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అనంత్‌రెడ్డి, నరేందర్‌సాగర్, మోహన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మంగ్రాస్‌పల్లికి మహర్దశ

- కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటు
- గెజిట్ జారీ చేసిన సర్కార్
- బీఆర్ఎస్ హయాంలోనే యత్నాలు

బంట్వారం (కోట్‌పల్లి), సెప్టెంబర్16: జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లో బంట్వారం చిన్న మండలం. కేవలం 11 గ్రామ పంచాయతీలు కలిగి 13 వేల మంది జనాభాతో ఉంది. అయితే 2016 వరకు జిల్లాలు, మండలాల పునర్విభజనకు ముందు బంట్వారం మండలం 18 గ్రామ పంచాయతీలతో 23 వేల మంది జనాభా ఉండేది. 2016 తరువాత నూతన మండలాల ఏర్పాటుతో బంట్వారం, కోట్‌పల్లి మండలాలు విడిపోయాయి. దీంతో కోట్‌పల్లి మండలానికి పెద్దేముల్ మండలం నుంచి రెండు గ్రామ పంచాయతీలతో పాటు అధిక సంఖ్యలో బంట్వారం మండలం నుంచి 11 గ్రామ పంచాయతీలను విలీనం చేశారు. అయితే బంట్వారం మండలంలో మొత్తం 18 గ్రామం పంచాయతీలు ఉండేవి. వీటిలో బంట్వారం మండల కేంద్రంతో పాటు, తొరుమామిడి, బొప్పనారం, రొంపల్లి, యాచారం, మాలసోమారం, రొంపల్లి, సల్బత్తాపూర్ తో పాటు నూతనంగా సుల్తాన్‌పూర్, బస్వపూర్, మద్వపూర్, నాగ్వారం గ్రామ పంచాయాతీలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం మరో జీపీ మంగ్రాస్‌పల్లిని కొత్త జీపీని చేస్తు

మంగ్రాస్‌పల్లిలో అంగన్‌వాడి భవనం

మంగ్రాస్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

ప్రభుత్వం గెజిట్ ఇచ్చింది. దీంతో ఈ సారి మండలంలో 12 జీపీలకు అధికారులు ఎన్నికలు నిర్వహించనున్నారు.

కొత్త జీపీపై ప్రజలు ఎదురు చూపు ..

తెలంగాణ తొలి ముఖ్యమంతి కేసీఆర్ కొత్త జీపీల ఏర్పాటు చేసిన నాటి నుంచి మంగ్రాస్‌పల్లి జీపీ చేయాలని ప్రజలు తీవ్ర ప్రయత్నాలు చేశారు. అప్పటి ఎమ్మెల్యే ఆనంద్ సైతం కొత్త జీపీ చేయలని ప్రతి పాదనలు పంపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త జీపీల ఏర్పాటు చేయ డంతో నేడు మంగ్రాస్‌పల్లికి జీపీ హోదా దక్కింది. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగ్రాస్‌పల్లి ఇంతకు ముందు రొంపల్లి అనుబంధ గ్రామంగా కొనసాగింది. అయితే జీపీలో మొత్తం ప్రస్తుతం అధికారులు ప్రకటించిన వివరాల మేరకు 377 మంది ఓటర్లు ఉం డగా, అందులో మహిళా ఓటర్లు 183 కాగా, పురుషులు 194గా ఉన్నట్లు ప్రకటించారు. ఇందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21 వరకు తెలిజేయాలని సూచించారు.

చాలా సంతోషంగా ఉన్నది..

దశాబ్దాలుగా అనుబంధ గ్రామంగా ఉండడం వల్ల మా గ్రామం నిరాదరణకు గురైంది. కొన్ని రోజులుగా గ్రామ పంచాయతీ కోసం పలుమార్లు అధికారులకు విన్నవించాం. ఇప్పుడు కొత్తగా జీపీగా మార్చడం పట్ల ఎంతో సంతోషంగా ఉంది. పంచాయతీ ఏర్పాటుతో అభివృద్ధి పనుల్లో వేగం పెరుగుతుందని ఆశిస్తున్నాం.

– పెంటయ్య, గ్రామస్తుడు

వార్డుల విభజన పూర్తి..

మండలంలో కొత్త జీపీగా మంగ్రాస్‌పల్లిని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాట్లను చేస్తున్నాము. వార్డుల విభజన సైతం చేసి, ఎన్నికల జాబితాను ఇప్పటికే ప్రదర్శించాం. ఇందులో మహిళా ఓటర్లు 183 మంది కాగా, పురుషులు 194 మంది ఉన్నారు. ఓటర్లు తమ అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21లోగా తెలియజేయాలి

– నాగరాజ్, ఎంపీవో బంట్వారం

టెండర్ తిరస్కరణపై ఆవేదన

వికారాబాద్, సెప్టెంబర్ 16 : తాను వేసిన టెండర్‌ను ఓపెన్ చేయకుండానే మున్సిపల్ అధికారులు తిరస్కరించడంపై కాంట్రాక్టర్ బేరి స్రవంతి సోమవారం ఒక ప్రకట నలో ఆవేదన వ్యక్తం చేశారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలో మంగళవారం వినాయక నిమజ్జన ఏర్పాట్లకు అధికారులు రూ. నాలుగు లక్షలు మంజూరు చేశార న్నా రు. ఈ నిధులతో టెంట్లు, వినాయ కులను నిమజ్జనం చేసేందుకు క్రేన్లు, లైటింగ్, బారికేడ్లకు సంబంధించి టెం డర్లు పిలిచారన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన టెండర్లలో వినాయక నిమజ్జనం చేసేందుకు క్రేన్ల టెండర్‌లో తాను పాల్గొని క్రేన్లను ముందస్తుగా రూ.10 వేలు చెల్లించి బుక్ చేసుకున్నట్లు తెలిపారు. కాని మున్సిపల్ అధికారులు తా ను వేసిన టెండర్‌ను ఓపెన్ చేయకుండానే తిరస్కరించారని ఈ విషయంపై కలెక్టర్ స్పందించి విచారణ జరిపించాలని ఆమె కోరారు.

అక్రమ మైనింగ్‌ను అరికట్టాలి

నవాబుపేట, సెప్టెంబర్16: జిల్లా ఖనిజ సంపదను కాంట్రాక్టర్లు దోచుకుంటున్నా రని దీనిపై అధికారులు దృష్టి పెట్టి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా క్రషర్ అసోసియేషన్ అధ్యక్షుడు చైతన్య కిరణ్ డిమాండ్ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ ఐఐసీ (తెలం గాణ ఇండస్ట్రియల్ ఇన్ఫా స్ట్రక్చర్ కార్పొరేషన్) వారు కంపెనీ డెవలప్ మెంట్ పను లను కాంట్రాక్టర్లకు అప్పగించడంతో వారు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తు న్నారని ఆరోపించారు

నేడు చెక్కుల పంపిణీ

కులకచర్ల, సెప్టెంబర్ 16 : కులకచర్ల మండల కేంద్రంలో మంగళవారం అందజేయనున్న కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్ర మానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి హాజరుకానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు తెలిపారు. తహసీల్దార్ మురళీధర్ ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెండు లక్షల పైన ఉన్న రైతులు రుణమాఫీ రాని రైతులకు ఉన్నతాధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా సాయంత్రం వాలీబాల్ టోర్నమెంట్ విజేత లకు బహుమతుల అందజేత కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కార్యక్రమానికి మండల పరిధిలోని ప్రతి గ్రామంలో రైతులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

మహమ్మద్ ప్రవక్త మార్గంలో నడవాలి

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న జామియా మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ.ముజీబ్

పెద్దేముల్, సెప్టెంబర్ 16: మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని మంబాపూర్ జామియా మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ.ముజీబ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకొని నిర్వహించిన మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సుమారు 40 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ శాంతియుత సమాజ స్థాపనకు మహమ్మద్ ప్రవక్త చూపిన దారిలో నడుచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మంబాపూర్ ముస్లిం యూత్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, ఎండీ. ఖాలిద్, మొల్లగౌస్,ఎండీ.మైపూజ్,సయ్యద్ ఇబ్రహీం, ఎండీ. అయాజ్, ఎండీ. మోహిద్,సయ్యద్ నిసార్, ఎండీ. మక్సూద్, ముజా హిద్,షేక్ మైనోద్దీన్,ఎండీ.సోఫీ, ఫేరోజ్, తాజుద్దీన్, సయ్యద్ అస్లం, ఎండీ బషీర్, సిరాసత్ పాల్గొన్నారు.

67 టెట్రా మద్యం ప్యాకెట్లు స్వాధీనం

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్16: ఎలాంటి అనుమతులు లేకుండా ఇతర రాష్ట్రం నుంచి గుట్టు చప్పుడు కాకుండా ఓ వ్యక్తి దిగుమతి చేసుకున్న 67 టెట్రా మద్యం ప్యాకెట్లను కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎక్సైజ్ పోలీసుల కథనం ప్రకారం.. గాజులరామారం, మహాదేవపురం ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న ఓ బహుళ అంతస్తుల భవనం వద్ద శివప్ప సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. కొన్ని రోజుల నుంచి అతడు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం ప్యాకెట్ల రూపంలో దిగుమతి చేసుకొని స్థానికంగా విక్రయిస్తున్నాడు. కర్ణాటక నుంచి ఓ ప్రైవేట్ ట్రావెల్స్‌లో 67 టెట్రా మద్యం ప్యాకెట్లు వస్తున్నట్టు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంటెంట్ కె.నవీన్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీసులు మహాదేవపురంలో తనిఖీలు చేపట్టారు. నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో 6.03 లీటర్ల మద్యం సీజ్ చేశారు. నిందితుడు శివప్పపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పందిని ఢీకొని.. వ్యక్తి మృతి

కందుకూరు, సెప్టెంబర్ 16: పంది ఓ యువకుడి ప్రాణం తీసింది. ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల అనుబంధ గ్రామం ఖాజిగూడ తండాకు చెందిన సునీల్ (28) సోమవారం ఉదయం తన బైక్‌పై మండల పరిధిలోని బేగరికంచె నుంచి తన గ్రామానికి వెళ్తుండగా.. కందుకూరు గేటు సమీపంలో ఒక పంది బైక్‌కు అడ్డంగా వచ్చింది. సునీల్ బైక్‌తో పందిని ఢీకొట్టి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ నీతారాం ఆధ్వర్యంలో ఎస్సై సైదులు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించాడు.

తండ్రి నడుపుతున్న లారీ కింద పడి బాలుడి మృతి

బండ్లగూడ, సెప్టెంబర్ 16: ఓ చిన్న నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలిగొంది. తండ్రి నడుపుతున్న లారీ చక్రల కింద నలిగి ఓ బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కర్నూల్‌కు చెందిన కృష్ణ బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి.. ఇటుకలు తయారు చేసే కంపెనీలో లారీ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు. కృష్ణకు ఇద్దరు కూతుళ్లతో పాటు మూడేండ్ల విఘ్నేశ్ ఉన్నాడు. కృష్ణ ఇటుకల లోడ్ తీసుకుని బయటకు వెళ్లే క్రమంలో.. బాలుడు ఏడుస్తుండగా అతడికి చాక్లెట్లు ఇప్పించి ఇంట్లో దిగబెట్టాడు. కృష్ణ యథావిధిగా లారీ వద్దకు వచ్చి లారీని తీసుకుని వెళ్తుండగా.. ఆ బాలుడు లారీ చక్రల కిందకు వచ్చాడు. గమనించని కృష్ణ లారీని ముందుకు తీయడంతో బాలుడు ఆ లారీ చక్రాల కిందపడి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. అనంతరం వారు బాలుడి మృతదేహంతో కర్నూల్‌కు వెళ్తున్నట్లు తెలిపారు. కేసును పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 16: దుద్యాల మండలంలోని పోలేపల్లి నుంచి పోలేపల్లి తండా వరకు మంజూరైన బీటీ రోడ్డు పనులను సోమవారం పోలేపల్లిలో నాయకులు ప్రారంభించారు. బీటీ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.1.30 కోట్లు మంజూరు చేసింది. బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేసినందుకు ప్రజలు నాయకులు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు డోర్లు, కుర్చీలు అందజేత

కొడంగల్, సెప్టెంబర్ 16 : దుద్యాల మండలంలోని హస్నాబాద్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం రూ. 20వేలతో రెండు జతల డోర్లు, పది కుర్చీలు పాఠశాలకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాలకృష్ణారెడ్డి, ఉస్మాన్, సులేమాన్, కృష్ణ, శేఖర్, వీరేశం, గిరిజ, సునిత, రజని, విజయలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం..

కులకచర్ల, సెప్టెంబర్ 16 : మండల కేంద్రంలోని పీవీఆర్ పంక్షన్ హాల్‌లో 2006-07 సంవత్సరానికి చెందిన కులకచర్ల బాలుర ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు 17 సంవత్సరాల తర్వాత ఒక దగ్గరకు చేరి వారి పూర్వస్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మణ్, రవీందర్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఆంజనేయులు, సాయిలు, పూర్వ విద్యా ర్థులు సురేశ్‌రెడ్డి, యాదయ్య, లక్ష్మణ్, పాండు, నరేశ్, రాజశేఖర్, తిరుపతి, విశ్వేంద్రచారి, కేశవులు, శివరాములు, నవీన్ పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 16 : ఖమ్మంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలకు ప్రాణ, ఆస్తి నష్టం సంభవించి నష్టపోయిన వారిని ఆదుకోవడానికి వికారాబాద్ జిల్లా నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం విరాళాలు సేకరించారు. రేగడిమైలారం గ్రామంలో కళాకారులు పాటలు పాడుతూ ఊరంతా తిరిగి వదర బాధితుల కోసం విరాళాలను సేకరించారు. ప్రజలు తమవంతు విరాళాలు అందించి వరద బాధితులకు అండగా నిలవాలని కళాకారులు కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శంకర్ నాయక్, సభ్యులు అనిత, రేణుక, పెంటయ్య, మొగులమ్మ, అనిత, విజయ్, రాజశేఖర్, మమత పాల్గొన్నారు.

సెల్ టవర్ సెల్స్ చోరీ

ధారూరు, సెప్టెంబ 16: సెల్ టవర్‌కు సంబంధించిన 24 సెల్స్‌ను చోరీ చేసిన ఘటన ధారూరు పోలీసుస్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. సోమవారం ధారూరు పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ధారూరు మండల కేంద్రంలోని టీ వరల్డ్ ముందు 2వ సెల్ టవర్ పక్కనే రూమ్‌లో టవర్, బ్యాటరీ బ్యాంక్ రెండింటిని కలిపి ఫెన్సింగ్ వేసి గేటుకు తాళం వేసి ఉండేది.శనివారం రాత్రి నుంచి ఆదివారం సాయంత్రం మధ్య సమ యంలోనే దుండగులు 24సెల్స్‌ను దొంగలించారని, వాటి విలువ రూ.60వేలు ఉంటుందని తెలిపారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962